RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


సంపుటి - 01 సంచిక - 276 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ ఆదివారం 9 జూన్ 2024







# మీడియా మొఘల్ అస్తమయం



**ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ జూన్ 08:**
ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ చెరుకూరి రామోజీరావు(88) కన్నుమూశారు. ఈ నెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు.అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో రామోజీరావు జన్మించారు. ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారు. 1974 ఆగస్టు 10న విశాఖ సాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మానసపుత్రికగా ఈనాడు మారింది. ఈనాడుతో పాటు కీలక మైలురాయిగా 'సితార' సినీ పత్రిక నిలిచింది.బహుముఖ ప్రజ్ఞ.. కఠోర సాధన.. ఇదే రామోజీ అస్త్రాలు. నలుగురు నడిచిన బాట కాదు.. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం. లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడు. రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారు.మీడియా మహాసామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు.. చైతన్యదీప్తుల్లాంటి చిత్రరాజాలను సృజించారు. అద్భుత ఫిల్మ్‌సిటీని సృష్టించారు. తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆఖరి క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన మహనీయుడు.

## రామోజీ రావు పార్థివదేహానికి నివాళులర్పించిన జనసేన అధినేత.!

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ జూన్ 08:
రామోజీ రావు పార్థివదేహానికి పవన్ నివాళి
రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీ రావు పార్థివదేహానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ నివాళు లర్పించారు. అనంతరం రామోజీ కుటుంబ సభ్యులతో పవన్ మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పవన్‌తో పాటు డైరెక్టర్ త్రివిక్రమ్, నిర్మాత చినబాబు కూడా రామోజీ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు.

## మీడియా, వినోద రంగం ఓ దిగ్గజాన్ని కోల్పోయింది.

### -భారత రాష్ట్రపతి ముర్ము.



రామోజీరావుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మునివాళులర్పించారు. 'భారత మీడియా, వినోద రంగం రామోజీలాంటి దిగ్గజాన్ని కోల్పోయింది. వ్యాపారవేత్త,ఈనాడు వార్తాపత్రిక, ఈటీవీ న్యూస్ నెట్వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీతో సహా అనేక సంస్థలకు ఆయన మార్గదర్శకుడు. పద్మవిభూషణుడు. ఆయన చేసిన సేవలు చిరకాలం గుర్తుండిపోతాయి. ఆయనకుటుంబసభ్యులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా' అని ఎక్స్ లో పోస్ట్ చేశారు.


## దార్శనికుడు రామోజీ రావు : మోదీ



ఈనాడు గ్రూప్ అధిపతి రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు అని చెప్పారు. పాత్రికేయ, సినీరంగంపై ఆయన చెరగని ముద్ర వేశారన్నారు.మీడియాలో రామోజీ సరికొత్త ప్రమాణాలు నెలకొల్పారని తెలిపారు. ఆయన ఎప్పుడూ దేశాభివృద్ధి కోసమే ఆలోచించేవారని చెప్పారు. ఆయనతో మాట్లాడే అవకాశం తనకు ఎన్నోసార్లు దక్కిందని గుర్తుచేసుకున్నారు. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని వెల్లడించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# వైసీపీ రెక్కలు విరిచిన వాలంటీర్లు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 08:
అవునా నిజమా అంటే ఇపుడు వైసీపీ నేతలు అంతా పెద్ద గొంతుక చేసుకుని అవుని ఇదే నిజం అని బల్లగుద్దుతున్నారు. అధికారంలో ఉన్నపుడు అయిదేళ్ళ పాటు వీరంతా కిమ్మనలేదు.వలంటీర్లతోనే అంతా అన్నారు. వారే తమ బలమని చెప్పుకున్నారు. కానీ దిగువ స్థాయి క్యాడర్ మాత్రం మొత్తుకుంది.మొర పెట్టుకుంది, చివరికి చేతులెత్తేసింది. ఫలితంగా వైసీపీ ఎన్నడూ చూడని విధంగా కనీ వినీ ఎరుగని తీరులో ఓటమి పాలు అయింది.
దాంతో మాజీ మంత్రుల నుంచి సీనియర్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు అంతా ఒక్కొక్కరుగా మీడియా ముందుకు వచ్చి పెదవి విప్పుతున్నారు. వాలంటీర్ల వల్ల సర్వనాశం అయ్యామని బోరుమంటున్నారు. అది నిజమే అని గణాంకాలు చెబుతున్నాయి.కాస్తా ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్తే వైసీపీ పుట్టింది 2011లో. తొలి ఎన్నికల్లోనే జగన్ కడప ఎంపీగా ఆయన తల్లి విజయమ్మ పులివెందుల ఎమ్మెల్యేగా భారీ ఆధిక్యతతో గెలిచారు. అపుడు ఏర్పడిన బలమైన కార్యకర్తల సమూహం 2019 ఎన్నికల వరకూ వెన్నంటే ఉంది.అలా 2012లో ఉమ్మడి ఏపీలో జరిగిన ఉప ఎన్నికల్లో మొత్తం 18 ఎమ్మెల్యేలకు 15 సీట్లు వైసీపీ గెలుచుకుంది. అందంతా కార్యకర్తల బలంతోనే అని అంటున్నారు. ఇక 2014లో వైసీపీ సార్వత్రిక ఎన్నికల సమరంలోకి దూకిది. అపుడు ఏకంగా 67 సీట్లు గెలుచుకున్నారు. అది కూడా కార్యకర్తల



వ్యవస్థతోనే అని గుర్తు చేస్తున్నారు.ఇక 2019లో అయితే కార్యకర్తల వ్యవస్థతో ఏకంగా 151 సీట్లను వైసీపీ కైవశం చేసుకుని కనీ వినీ ఎరుగని తీరున రికార్డు మోత మోగించింది. అయితే గత అయిదేళ్లుగా వాలంటీర్లను చూసుకుని కార్యకర్తలను ఏ మాత్రం పట్టించుకోలేదు. దాంతో పాటు వారిని పూర్తిగా గాలికి వదిలేసారు. వాలంటీర్ల వ్యవస్థను నమ్ముకున్నారు. దాంతో ఎన్నికలకు పోతే జస్ట్ 11 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వచ్చాయి.
దీనిని సోషల్ మీడియాలో సొంత పార్టీ వారో లేక వైసీపీ అభిమానులో లేక న్యూట్రల్ గా రాజకీయాలను గమనించేవారో పోస్టు గా పెడుతున్నారు. వాలాంటీర్లను నమ్ముకుని సున్నా అయిన వైసీపీకి తెలిసి వచ్చేలాగానే ఈ పోస్టు ఉందని అంటున్నారు. మరి ఇకనైనా వైసీపీ అధినాయకత్వం ఈ విషయంలో ఏమైనా ఆలోచించి మార్పు చేర్పులకు దిగుతుందా అంటే చూడాల్సిందే.

## పార్లమెంట్ ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ..

### సీడబ్ల్యూసీ తీర్మానం.



ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 08:ఈరోజు ఢిల్లీలో సీడబ్ల్యూసీ విస్తృత సమావేశం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మనీశ్ తివారీ, డీకే శివకుమార్, రేవంత్ రెడ్డి తదితరులు ఈ సమావే శంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేతగా సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సమావేశం అనంతరం వేణుగోపాల్ మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకునిగా ఎన్నుకునేందుకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా తీర్మానించిందని చెప్పారు. పార్లమెంటులో ప్రతిపక్షనేతగా నాయకత్వం వహించడానికి రాహుల్ సరైన వ్యక్తి అన్నారు.

## నేడు ప్రధానిగా మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జూన్ 08:
వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో, ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ అందుకు వేదికగా నిలవనుంది. రాత్రి 7.15 గంటలకు మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి దాదాపు 8 వేల మంది అతిథులు హాజరవుతారని అంచనా. ఎన్డీయే కూటమి నేతలు, విపక్ష నేతలు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు, ఇతర రంగాల ప్రముఖులు మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నారు. శ్రీలంక, మాల్దీవులు, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, మారిషస్ తదితర దేశాల అధినేతలు కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావిస్తున్నారు. 2014లో మోదీ ప్రమాణస్వీకారోత్సవానికి సార్క్ దేశాల అధినేతలు హాజరయ్యారు. 2019లో ప్రమాణ స్వీకార వేడుకకు బిమ్స్ టెక్ కూటమి దేశాల అధినేతలు పాల్గొన్నారు. కాగా, ఈసారి మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సెంట్రల్ విస్టా సముదాయం నిర్మాణ కార్మికులు, వందే భారత్ ప్రాజెక్టులో పనిచేసిన సిబ్బందికి, వికసిత్ భారత్ పథకాల అంబాసిడర్లకు కూడా ఆహ్వానాలు పంపినట్టు తెలుస్తోంది.



# అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని.!

### -ఎమ్మెల్యేనారా లోకేష్

### -మూడు రాజధానుల ముచ్చట ఇక ముగిసినట్లే.

ఆంధ్ర ప్రగతివిజయవాడ జూన్ 08:
అమరావతే ఏపీకి రాజధాని అని టీడీపీ నేత నారా లోకేష్ స్పష్టం చేశారు. ఈ విషయంలో మరో ఆలోచన లేదని ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూ లో చెప్పారు. '2014-19 మధ్య అమరావతి ని కొంతమేరకు నిర్మించాం. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టాం. కానీ అధికారం కోల్పోవడం వల్ల పూర్తి చేయలేక పోయాం.ప్రస్తుతం అమరావతిని పునర్నిర్మించే పనిలో ఉన్నాం. మూడు రాజధానుల ముచ్చట ఇక ముగిసినట్లే.' అని నారా లోకేష్ పేర్కొన్నారు.







# పత్రికారంగంపై చెరగని ముద్ర రామోజీ రావు!



**ఆంధ్ర ప్రగతి**
**అమరావతి జూన్ 08:**

**ఈనాడు అంటే సామాన్యుడి అక్షరం.. ఈనాడు అంటే కార్మిక కిరణం.. ఈనాడు అంటే విద్యాదీప్తి.. ఇలా ఒకటేంటి 'ఈనాడు'ను ఎన్ని రకాలుగా కీర్తించినా తక్కువే.దాని వెనుక ఓ వ్యక్తి కృషి, తపన, పట్టుదల ఉన్నాయి.. ఆయనే రామోజీరావు. దినపత్రిక రావాలంటే మధ్యాహ్నం అయ్యే రోజుల్లో సూర్యోదయం కాక ముందే ఇంటి గుమ్మం ముందు దినపత్రిక అందించాలన్న ఆయన ఆలోచనల నుంచి పురుడు పోసుకున్నదే ఈనాడు. నాటి నుంచి నేటి వరకు 'ఈనాడు' వేసిన ప్రతి అడుగూ సంచలనమే. తెలుగు జర్నలిజంలో తనకంటూ సంపాదకుడిగా ప్రత్యేక పేజీ లిఖించుకున్నారాయన. అందుకే ఆయనను 'మీడియా మొఘల్' అని కీర్తిస్తారు.**


'సూర్యోదయం తరువాత ఈనాడు పేపర్ బాయ్ వీధుల్లో కనిపించకూడదు'.. ఇది రామోజీరావు గీసిన గీత. పత్రిక పంపిణీలో ఎదురయ్యే సవాళ్లకు ఈనాడు తొలి ప్రస్థానమే సమాధానం. మరే పత్రికా లేని ఓ మారుమూల ప్రదేశంలో 1974 ఆగస్టు 10వ తేదీన పడ్డ తొలి అడుగు.. నేటికీ అనంతమై నిరంతరం, తరంతరంగా అలా సాగిపోతూనే ఉంది. దిన పత్రికల పంపిణీ వ్యవస్థకు 'ఈనాడు' వేసిన బాటే అన్ని పత్రికలకు దారిచూపింది. అప్పటి వరకు పత్రిక కావాలంటే విక్రయ కేంద్రాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిందే. ఈ పద్ధతికి 1977లో చరమగీతం పాడింది ఈనాడే. ఈనాడు రాకముందు పత్రికలకు పల్లెల్లో ఏజెంట్లు ఉండేవారు కాదు. ఈ సరిహద్దు రేఖను ఈనాడు దాటింది. గిరులు, ఝరులు దాటి అడవుల్లో మారు మూల దాగున్న పల్లెల్లో సైతం రెక్కలు కట్టుకుని వాలిపోయింది. అప్పటి వరకు బస్సులు, రైళ్లు, తపాలా ద్వారా మాత్రమే సాగుతున్న పంపిణీ వ్యవస్థను సమూలంగా మార్చేసింది. సొంతంగా ప్రైవేటు రవాణా ఏర్పాటు చేసుకుని మరీ పత్రికను పంపిణీ చేసింది. ఇది పత్రికా ప్రపంచంలోనే పెను సంచలనం. తొలినాళ్లలో ఐదారు వేల కాపీలతో ప్రారంభమై.. ఆ తర్వాత కొన్నేళ్లలోనే తెలుగులోనే అత్యధిక సర్క్యులేషన్ కలిగిన దినపత్రికగా పేరొందింది.హంగూ ఆర్భాటం లేకుండా ఒక సాధారణ కార్మికుడే స్విచ్ఆన్ చేసి 'ఈనాడు'ను ప్రారంభించారు. వ్యవహారిక భాషలో వార్త రచన, ఏ రోజు వార్తలు ఆ రోజే అన్న సూత్రాన్ని మొదటి నుంచి ఈనాడు పాటించటంతో ప్రజా బాహుళ్యంలో విశేషమైన ఆదరణ లభించింది. గ్రామీణ, స్థానిక వార్తలకు చోటు కల్పించడంతో ప్రజల పత్రికగా ప్రజా పత్రికగా ఈనాడు రూపాంతరం చెందింది. రైతులకు సంబంధించిన వార్తలు ప్రచురించడంతో ఈనాడును రైతు పక్షపాతిగా ప్రజలు ఆదరించారు. డెయిలీ సీరియల్స్‌ను పత్రికలో ప్రచురించడం ప్రవేశ పెట్టిందీ ఈనాడే. అభ్యుదయ రచనలకు ఆటపట్టుగా మారడమే కాదు.. ప్రజల అవసరాలకు విలేకరులే వెళ్లి వార్తా సేకరణ చేసేలా జర్నలిజానికి కొత్త అర్థం చెప్పిందీ ఈనాడు మాత్రమే.

'ఈనాడు' అంటే కేవలం వార్తలే కాదు తెలుగువారి ఆత్మగౌరవపతాకగా నిలిచింది. 1978-83 మధ్య నాటి కాంగ్రెస్ అధిష్ఠానం ఐదేళ్లలో నలుగురు ఏపీ ముఖ్యమంత్రుల్ని మార్చింది. ఆ సమయంలో తెలుగు జాతి ఆత్మాభిమానాన్ని పరిరక్షించే కొత్త రాజకీయ శక్తిగా తెలుగుదేశం ఆవిర్భావాన్ని ప్రజలు స్వాగతించారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించే పత్రికగా తెలుగుదేశం పార్టీ రాకను 'ఈనాడు' హర్షించింది. అయితే వ్యక్తులకు ఏనాడూ ప్రాధాన్యం ఇవ్వలేదు. నియంతృత్వాన్ని ప్రతిఘటించడమే లక్ష్యంగా తెలుగుదేశానికి అండగా నిలబడ్డామని, ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక మంచి చేస్తే అభినందిస్తుందని, తప్పులు జరిగితే హెచ్చరిస్తుందని రామోజీరావు 1983 అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మరుసటి రోజే తన సంపాదకీయంలో స్పష్టంచేశారు. దానికి తగ్గట్లే ఎన్టీఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను నిస్సంకోచంగా ఎండగట్టింది ఈనాడు. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కూలదోసినప్పుడు ప్రజాస్వామ్య పునరుద్ధరణకు 'ఈనాడు' అక్షర యుద్ధం చేసింది. 2003లో అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రకు విస్తృత కవరేజీ ఇచ్చింది. ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలో జరిగిన కుంభకోణాల్నీ బహిర్గతం చేసింది. 2019లో జగన్ పాదయాత్రకూ ఈనాడు కవరేజ్ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక జగన్ అరాచకాలను ఎండగట్టి నవ్యాంధ్రలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో తనవంతు పాత్రపోషించింది.

మహిళల కోసం ప్రత్యేక పేజీ ఉండాలన్న ఉద్దేశంతో 1992 సెప్టెంబరు 24న 'వసుంధర'ను ప్రారంభించింది ఈనాడు. అప్పటికి దేశంలో మరే పత్రికా ఇలా మహిళల కోసం ప్రత్యేక పేజీ ఇవ్వడం లేదు. తెలుగు మహిశా లోకమూ దీనికి సాదర స్వాగతం పలికింది. ఆ తరువాతి కాలంలో దాదాపు అన్ని ప్రాంతీయ పత్రికలూ మహిళా అనుబంధాల్ని ప్రారంభించాయి. 2002 జులై 17న ఈనాడు ప్రస్థానంలో మరో మైలురాయి చేరింది. తెలుగు పాఠకులకు వరంగా ఇంద్ర ధనుస్సు వంటి ఏడు ప్రత్యేక పేజీలు ప్రారంభమయ్యాయి. విజ్ఞానం, ఆరోగ్యం, క్రీడలు, సాంకేతిక విజ్ఞానం, బాలల వినోదం వంటి అంశాలతో ఏడు ప్రత్యేక పేజీలుగా ఇవ్వడం ఈనాడు వినూత్న సమాచార విప్లవం. చదువు, సుఖీభవ, ఛాంపియన్, ఈ-నాడు, సిరి, ఈతరం, హాయ్‌బుజ్జీ పేజీలకు ఈనాడు శ్రీకారం చుట్టింది. ఇతర పత్రికలకు స్ఫూర్తిగా నిలిచింది.

'ఈనాడు' అక్షరయాత్రలో మరో సంచలనం పరిశోధనాత్మక పాత్రికేయం. ప్రజల పక్షపాతిగా నిరుపేదలు, బడుగు బలహీనవర్గాల ఆయుధంగా ఈనాడు ప్రచురించిన అనేక వార్తలు ప్రజాధన దుర్వినియోగాన్ని గట్టిగా ఎండగట్టాయి. అధికారుల అలసత్వాన్ని ప్రదర్శించాయి. అభాగ్యులకు ఆర్థిక సాయం అందేలా చేశాయి. అక్షరాలే అస్త్రాలుగా అనేక సామాజిక ఉద్యమాల్నీ ముందుకు నడిపింది ఈనాడు. 1992లో నెల్లూరు జిల్లా దూబగుంటలో సారాపై కన్నెర్ర చేసిన మహిళలకు బాసటగా నిలిచి రాష్ట్ర వ్యాప్తంగా సారా ఉద్యమానికి ఊతమిచ్చింది. 1995లో ఈనాడు చేపట్టిన శ్రమదానోద్యమం ఊళ్లకు ఊళ్లను భాగస్వాముల్ని చేసింది. చెరువుల్లో పూడిక తీత, రోడ్ల మరమ్మతులు, కాలువల మరమ్మతులకు గ్రామస్థులు స్వచ్ఛందంగా కదిలేలా స్ఫూర్తినింపింది. తుపానుల వంటి ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు బాసటగా నిలవడం ఈనాడులోని మానవత్వానికి నిదర్శనం. తుపాన్ల సమయంలో సంస్థ రిలీఫ్ ఫండ్ ప్రకటించడడం, పాఠకులూ బాధితులకు ఆపన్నహస్తం అందించేలా ప్రోత్సహించడం, ఆ వచ్చిన మొత్తంతో ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా.. తుపాను బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడంలో ఈనాడు కీలక భూమిక పోషించింది.పత్రికా రచనలోనే కాదు.. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలోనూ ముందుంది.

తెలుగు దినపత్రికలన్నింటికన్నా ముందే ఇంటర్నెట్‌లోకి అడుగుపెట్టింది. 1999లో ఈనాడు.నెట్ ద్వారా ఆన్‌లైన్ పాఠకులకు చేరువైంది. మొబైల్ ఇంటర్నెట్ పెద్దగా వాడుకలో లేని రోజుల్లోనూ ఆన్‌లైన్‌లో తాజా వార్తలను ఇవ్వడం ప్రారంభించింది ఈనాడే. ప్రింట్ మీడియాలో ఈనాడు ఓ సంచలనమైతే ఎలక్ట్రానిక్ మీడియాలోనూ రామోజీరావు ప్రారంభించిన ఈటీవీ రూపంలో బుల్లితెర వినోదాన్ని తెలుగువారికి పరిచయం చేశారు. 'ఈటీవీ2' పేరుతో 24 గంటల వార్తా ప్రసారాలకూ శ్రీకారం చుట్టారు. రాష్ట్ర విభజన తర్వాత ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ పేరిట రెండు వేర్వేరు టీవీ ఛానళ్లను అందిస్తున్నారు. ప్రేక్షకుల అభిరుచి మేరకు ఈటీవీ నెట్‌వర్క్‌ను ఎప్పటికప్పుడు రామోజీరావు విస్తరించుకంటూ వెళ్లారు. ఈటీవీ ప్లస్, ఈటీవీ సినిమా, ఈటీవీ అభిరుచి, ఈటీవీ బాలభారత్, ఈటీవీ ఆధ్యాత్మిక ఛానళ్లకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ రంగంలో ఈటీవీ భారత్‌ను ఆరంభించారు.జర్నలిజంలో విలువలను పెంచడంతో పాటు, ఉన్నత ప్రమాణాలను నిలబెట్టే ప్రముఖులకు ఇచ్చే బి.డి.గోయంకా అవార్డును 2001లో రామోజీరావు అందుకున్నారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో ఆయన అందించిన సేవలకు గాను పద్మభూషణ్, పద్మ విభూషణ్ వరించాయి. ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా కూడా రామోజీరావు పనిచేశారు.









### ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతికి

# సిపిఐ జిల్లా సమితి సంతాపం



–బి.గిడ్డయ్యసిపిఐ జిల్లా కార్యదర్శి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 08:
ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత,పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రామోజీరావు అనారోగ్యంతో నేడు తుది శ్వాస విడిచారని, వారి అకాల మరణానికి సిపిఐ కర్నూలు జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రామోజీరావు తెలుగు భాషా సంస్కృతికి,అభ్యున్నతికి ఈనాడు దినపత్రిక ద్వారా పెద్దపీట వేశారని గుర్తుచేశారు. సహజ పదకోశాలతో అన్యాయానికి గురవుతున్న అనేక మంది ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిస్కారానికి పత్రిక ద్వారా అవిరాళంగా కృషి చేశారని వారు అన్నారు ముఖ్యంగా అన్నదాత అనే మాసపత్రిక తీసుకొని రావడం ద్వారా వ్యవసాయ రంగంలో అనేక మెలకువలు చూపి అక్షర నిరాజనం చేశారన్నారు. పత్రికా ద్వారానే కాకుండా దేశంలోనే అన్ని భాషలలో వార్తా సంస్థలను స్థాపించి తెలుగు ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలియజేశారన్నారు.దేశంలోనే అందమైన రామోజీ ఫిలిం సిటీని నిర్మించాడని ఈటీవీ ప్రసారమయ్యే పాడుతా తీయగా అనే కార్యక్రమం ద్వారా అనేకమంది గాయకులకు మంచి జీవితాన్ని అందించాడన్నారు.అలాంటి రామోజీరావు గారి మరణం తెలుగు రాష్ట్రాలకు,దేశానికి తీరని లోటు అని ఆయన అభిప్రాయపడ్డారు.కావున ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నాడు.

### ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్ల ద్వారా


# పబ్లిక్ ను దోచుకుంటున్న కాంట్రాక్టర్లు




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 08:
నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో నిర్మించిన టాయిలెట్ల ద్వారా కాంట్రాక్టర్లు ప్యాసింజర్లను దోచుకోవడం మానుకోవాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శి జి సోమన్న ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బస్టాండ్ లో ఆర్టీసీ యాజమాన్యం మరుగుదొడ్లు నిర్మించి టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం జరుగుతుంది.కానీ కాంట్రాక్టర్లు ఆర్టీసీ వారు టెండర్ లో నిర్ణయించిన రేటు ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా ప్రజలను ప్యాసింజర్లను దోచుకోవడం జరుగుతుంది. పాచుకుపోతే ఐదు రూపాయలు లెట్రిన్ కు పోతే పది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు అదేమిటి బయట బోర్డు పైన లిటిల్ కు అయిదు రూపాయలు పాస్ కు పోతే ఏమీ లేదు అని రాసినారు అని ప్యాసింజర్లు అడిగి డి ఎం దృష్టికి తీసుకు పోతామని అంటే మీ దిక్కున వారికి చెప్పుకోండి డి ఎం గారే మాకు పరిమిషన్ ఇచ్చినారు. అని ప్రజలను బెదిరిస్తున్నారు.
మూడు రోజుల క్రితం ఒక మహిళ ప్రెస్ వారిని పిలిచి ఈ రకంగా దోపిడీ జరుగుతుందని ప్రచారం చేసి డి ఎం దృష్టికి తీసుకుపోయిన కూడా ఈరోజు కూడా వారి ప్రవర్తన మారడం లేదు అలాగే డబ్బులు వసూలు చేస్తున్నారు.
కనుక వెంటనే డిఎం వారిపై యాక్షన్ తీసుకుంటారా లేక సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్యాసింజర్లను కలుపుకొని టాయిలెట్లకు తాళాలు వేసి నిరసన తెలుపమంటారా ఆర్టీసీ వారు ఆలోచన చేసుకోవాలని అన్నారు.

### మీడియా దిగ్గజం

# రామోజీ రావు మృతి తీరనిలోటు




ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూన్ 08:
రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విశేష పేరు ప్రఖ్యాతలు గడిచిన ఈటీవీ మార్గదర్శి ఇతర వ్యాపార సంస్థల దిగ్గజ రామోజీరావు మృతి తీరని లోటు అని సిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పసుల నరేంద్ర పేర్కొన్నారు మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో రామోజీరావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. చెరుకూరి రామోజీరావు మృతి అటు పత్రికా, ఇటు ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను వినూత్న రీతిలో తీర్చిదిద్దిన అక్షరయోధుడని పసుల నరేంద్ర అభిప్రాయపడ్డారు. రామోజీ నిష్క్రమణతో మీడియా రంగం ఒక దిక్సూచిని కోల్పోయినట్లు అయిందన్నారు. జర్నలిజం వృత్తిలో నైతిక విలువలు గన్ను లాంటి పెన్ను పవరు వృత్తి విలువలు, ప్రమాణాలు, భాషా నైపుణ్యాల పెంపుదలకు నిరంతరం శ్రమిస్తూ, వేలాదిమంది పాత్రికేయులను పత్రికా లోకానికి అందించిన ఘనత రామోజీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధినేతగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధికి కృషి చేసిన రామోజీరావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పసుల నరేంద్ర
అభిప్రాయపడ్డారు..ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహానందిలో కర్నూలు జిల్లా రెవెన్యూ ఆఫీసర్ పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 08:
మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని కర్నూలు జిల్లా రెవెన్యూ ఆఫీసర్ కె.మధుసూదన్ రావు కుటుంబ సమేతంగా శనివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట మహానంది డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు ఘన నివాళి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 08:
ప్రపంచానికి తెలుగు అక్షరం పరిచయం చేసిన ఈనాడు అధినేత చెరుకూరి రామోజీరావు మరణం తీరని లోటు ఘనంగా నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజికవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ చెరుకూరి రామోజీరావు రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఎన్నో ఉన్నత శిఖరాలను అందుకున్నారని విజయవాడ పుట్టిన గడ్డను ప్రపంచ స్థాయికి పరిచయం చేసిన చెరుకూరి రామోజీరావు మరణం తీరని లోటని ఆయనకి ఘనంగా నివాళులర్పించిన మురళీకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ రామోజీరావు ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని ప్రపంచానికి తెలుగు అక్షరం పరిచయం చేసిన రామోజీరావు ఎంతో పేద బడుగు బలహీన వర్గాలకు ఈనాడు మరియు పరిశ్రమల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన మంచి మనసున్న మహారాజుని రామోజీరావు ప్రపంచంలో భారత్ దేశంలోనే ఒక రామోజీ ఫిలిం సిటీ ఉందని ప్రపంచంలో అందమైన సిటీ అని తెలుగు ప్రజల కీర్తి ప్రతిష్టలను ప్రపంచం ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతమైన వ్యక్తి ఈనాడు మార్గదర్శి ఫిలిం సిటీ ఇంకా ఎన్నో పరిశ్రమల ద్వారా పేదవారికి ఇల్లు కట్టించి ఎప్పుడు అండదండలు ఉన్న రాముజీ రావు.

# రామోజీరావు మృతి దిగ్భ్రాంతి కలిగించింది

### -టిడిపి కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు.



ఆంధ్ర ప్రగతిసిరివెళ్ల, జూన్ 08:
మండల కేంద్రం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి మండల పార్టీకి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలిపారు. శిరివెళ్ల మండల టిడిపి కన్వీన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మీడియా దిగ్గజం రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన ఎనలేని సేవలందించారని కొనియా డారు. 'ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూ తి తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, కుందూరు మోహన్ రెడ్డి. టిడిపి స్టేట్ వారియర్ ఉల్లి వెంకట సుబ్బ య్య ,బిసి ఫిదా హుస్సేన్, నంద్యాల సిద్ధిక్, రఫీ, బూత్ కరీం, ఇర్ఫాన్,రౌఫ్, పులుకు మస్తాన్, కొత్తపేట జిక్రియా, పులుకు మునాఫ్, షేక్ష, జానీబాబు, ఫారుక్, వసీం ఇతరులు పాల్గొన్నారు.

### రామోజీరావు మృతి దిగ్భ్రాంతి కలిగించింది.

-సిరివెళ్ల మండల కేంద్రంలోని టిడిపి నాయకులు.



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూన్ 08:మండల కేంద్రం లోని తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు రామోజీరావు చిత్రపటానికి పూల మాల వేసి సంతాపం తెలిపిన శిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు టిడిపి నాయకులు మాట్లాడుతూ మీడియా దిగ్గజం రామోజీరావు మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని సిరివెళ్ల టిడిపి నాయకులు తెలిపారు. తెలుగు పత్రికా రంగానికి ఆయన ఎనలేని సేవలందించారని కొనియాడారు. 'ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. రామోజీరావు కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఫిదా హుస్సేన్,నంద్యాల సిద్ధిక్, రఫీ, బూత్ కరీం, ఇర్ఫాన్,రౌఫ్, పులుకు మస్తాన్, కొత్తపేట జిక్రియా, నాలి అఫ్జల్,పులుకు మునాఫ్, షేక్ష, జానీబాబు, ఫారుక్, వసీం ఇతరులు పాల్గొన్నారు.ద

# మహా దార్శనికుడు రామోజీరావు


### ఘనంగా నివాళిలు -డాక్టర్ రవి కృష్ణ.



ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల జూన్ 08:
ఈనాడు వార్తాపత్రిక వ్యవస్థాపకులు, అద్భుత రామోజీ ఫిలిం సిటీ సృష్టికర్త, తెలుగుజాతి మరువలేని మహనీయుడు రామోజీరావు మృతి తీవ్ర విచారాన్ని కలిగిస్తోంది. జర్నలిజంలో ఉన్నత స్థాయి విలువల కోసం జీవితాంతం తపించిన వ్యక్తి. దినపత్రికలలో దేశంలోనే వినూత్న మార్పులకు నాంది పలికిన వ్యక్తి. అసాధ్యం అనిపించే రామోజీ ఫిలిం సిటీ సృష్టించడంలో ఆయన దార్శనికత, పట్టుదల సంకల్పం అనన్య సామాన్యం. చక్కటి సామాజిక సందేశాలతో అనేక చిత్రాలను నిర్మించిన సినీ ప్రేమికుడు. ఈటీవీ స్థాపించి వివిధ భాషలలో విస్తరించి దేశంలోనే ఈటీవీ కి ఒక ఉన్నత స్థానాన్ని కల్పించిన మహా మేధావి. విపుల, చతుర, తెలుగు వెలుగు ,బాలభారతం వంటి మాస పత్రికల ద్వారా తెలుగు భాష ఔన్నత్యానికి, జర్నలిజంలో తెలుగు భాషకు పెద్దపీట వేసి ఆయన చేసిన కృషి తెలుగు భాషాభిమానులు ఎప్పటికీ మరువలేరు.రామోజీరావు మృతికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ మరియు వివిధ క్రీడా సంఘాలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాము.
డాక్టర్ గుర్రాల రవికృష్ణ. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు. నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు.డాక్టర్ మధుసూదనరావు. కళారాధన సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు. ఎంపీ వి రమణయ్య. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కోఆర్డినేటర్. పీవీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు.

# మహానంది దేవస్థానానికి ఎయిర్ కండిషనర్ విరాళం

### -దాతలను అభినందించిన ఈవో



ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 08:
మహానంది దేవస్థానానికి సుమారు రూ. 50,000 వేల విలువ గల ఎయిర్ కండిషనర్ ను భక్తులు విరాళంగా అందజేశారు.శనివారం కడప జిల్లాకు చెందిన సి ఆర్ ఐ. సునీల్,వెంకటలక్ష్మమ్మ, జయంత్,దినేష్ కుమార్ లు 50,000 వేల రూపాయల విలువగల ఎయిర్ కండిషనర్ ను ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. దాతలను ఈవో అభినందించి, శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు రవిశంకర్ అవధాని వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# పుష్ప.. శిల్పా ను నమ్ముకుని

# మోసపోయిన బెట్టింగ్ బాబులు.!



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 08:
ఏపీ ఎన్నికలు వైసీపీకే కాకుండా అల్లు అర్జున్ కి కూడా ఊహించని షాక్ ఇచ్చాయి. ఘోర పరాభవంతో ఓటమిని మూటగట్టుకుంది ఫ్యాన్ పార్టీ.అయితే తన మిత్రుడు వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ కోసం తన వంతుగా నంద్యాల వెళ్లి మరి ప్రచారం చేశారు పాన్ ఇండియా స్టార్ పుష్ప రాజ్. ఆ ఎఫెక్ట్ తో శిల్పా గెలుపు ఖాయం అంతా భావించారు. రిజల్ట్స్ వచ్చాక పార్టీ లేదా పుష్ప అని అడిగేందుకు కుతూహలంగా ఎదురు చేశారు. కానీ అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి అంటూ వైసీపీ నేత ఓడిపోవడంతో ఏమైంది పుష్ప.. ఇదెక్కడి ట్విస్ట్ రా మామ అనుకుంటూ డీలా పడిపోయారు.దేశ రాజకీయాలలో ఏపీ లోని కర్నూలు జిల్లాలో గల నంద్యాల సెగ్మెంట్ కి ఒక ప్రత్యేక పేరు ఉంది. గతంలో ఇద్దరు రాష్ట్రపతులను అందించిన ఈ స్థానం ఎప్పుడు డిఫరెంట్ గానే ఉంటుంది. ఏపీలో ఎన్నికల కోసం 58 రోజులపాటు జరిగిన ప్రచారపర్వంలో.. రాష్ట్రంలో రెండు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. వాటిలో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ పోటీ చేసిన పిఠాపురం ఒకటైతే.. వైసీపీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ పోటీ చేసిన నంద్యాల మరొకటి. ప్రత్యక్షంగా వచ్చి కొంతమంది. సోషల్ మీడియా ద్వారా మరి కొంతమంది పవన్ కోసం సపోర్ట్ చేసి పిఠాపురాన్ని హైలైట్ చేస్తే.. తన స్నేహితుడు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి మద్దతుగా అల్లు అర్జున్ నంద్యాలలో రోడ్డు షో నిర్వహించటం హాట్ టాపిక్ అయ్యింది.పిఠాపురంలో చివరి రోజు ప్రచారంలో బాబాయ్ కి సపోర్టుగా రామ్ చరణ్ ప్రచారాన్ని నిర్వహించారు. అదే రోజు నంద్యాల నియోజకవర్గంలో శిల్పా రవిచంద్ర కిషోర్ కు మద్దతుగా అల్లు అర్జున్ ప్రచారం చేశారు. పవన్ కోసం కాకుండా వైసీపీ అభ్యర్థికి ప్రచారం చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. మెగా బ్రదర్ నాగబాబు సైతం పరోక్షంగా ట్వీట్ ద్వారా స్పందించారు. మనతో ఉండే వాడే మనవాడు అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. దానిపై అల్లు ఫ్యాన్స్ అంతా నాగబాబుపై ట్రోలింగ్ చేయడం చివరికి ఆయన ఆ ట్వీట్ డిలీట్ చేయడం చకచకా జరిగిపోయాయి. ఈ టోటల్ ఇష్యూతో నంద్యాలలో వైసీపీ గెలుపు పక్కా అని భావించారు.ఇక ఎన్నికల రోజు ఓటు వేసేందుకు వచ్చిన అల్లు అర్జున్ తన మిత్రుడు కోసం మాత్రమే ప్రచారం చేశానని.. గతంలో ట్వీట్ చేశానని.. అందుకే ఈసారి డైరెక్ట్ గా వచ్చానని చెప్పారు. ఐదు సంవత్సరాలుగా అనేక రకాల కార్యక్రమాలు చేశారని.. ఆ కార్యక్రమాలను చూసి మరోసారి తన మిత్రుడికి అవకాశం ఇవ్వాలని కోరారు.ప్రచార అనంతరం అల్లు అర్జున్ మీద.. పోలీసులు మీద ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని కేసులను కూడా నమోదు చేశారు. కొందరు అధికారులపై వేటు కూడా పడింది. ఆ క్రమంలో నంద్యాలలో వైసీపీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని కోట్లల్లో కూడా బెట్టింగు జోరుగా సాగిందట. కానీ అనూహ్యంగా వైసీపీ చిత్తుగా ఓడిపోవడంతో పుష్పరాజుని నమ్ముకుని మోసపోయామని బెట్టింగ్ రాయుళ్లు ఫైర్ అవుతున్నారట.మరోవైపు నంద్యాలలోనే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు కావడంతో దానిపై మరింత ఫోకస్ పెరిగింది. జాతీయస్థాయిలో నంద్యాల పేరు మారుమోగింది. దాంతో ఎక్కడైతే తాము అవమానానికి గురయ్యామో.. మళ్లీ అక్కడే ఈసారి ఎలాగైనా వైసీపీని బలంగా ఢీకొట్టేలా ప్లాన్లు వేశారట. అందుకే నంద్యాల సెగ్మెంట్లో అత్యధికంగా ముస్లిం మైనార్టీలు ఉన్న ఓటు బ్యాంకుని క్యాచ్ చేసుకోవడం కోసం మైనార్టీ నేతను బరిలో నింపింది. సీనియర్ నాయకులు మాజీమంత్రి ఎన్ఎండి ఫరూక్ పోటీలో ఉండడంతో సర్వత్రా ఈ సీటు గెలుపోటములపై చర్చ నడిచింది.ఓటమి భయంతోనే వైసీపీ ఇలా సినిమా హీరోలను ప్రచారానికి వాడుకున్నారని మొదటి నుంచి ఆరోపిస్తూ వచ్చింది. ఫలితాలు వెల్లడయ్యే నాడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొట్టమొదటిసారిగా వెలువడిన ఫలితాలలో నంద్యాల నుంచి ఫరూక్ గెలవడంతో ఒక్కసారిగా అందరూ షాక్ కి గురయ్యారు. అల్లు అర్జున్ ప్రచారం చేసిన కూడా ఓడిపోవడం ఏంటని ఆందోళనకు గురవుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా 14 నియోజకవర్గాలకు గాను 12 నియోజకవర్గాలలో కూటమి కైవసం చేసుకోవడంతో వైసీపీ శ్రేణులు ఖంగుతిన్నారు.మొత్తానికి ఫ్రెండ్ కోసం.. ఫ్యామిలీని కాదని మరీ వెళ్లి ప్రచారం చేసిన అల్లు అర్జున్ కి ఈ ఫలితాలు ఊహించని షాక్ ఇచ్చాయి. ఇక వైసీపీ ఘోర పరాభవంలో శిల్పా రవిచంద్ర కిషోర్ కూడా కొట్టుకుపోయారని తెలుగు తమ్ముళ్లు కామెంట్స్ చేస్తున్నారు.

## రామోజీరావు మృతి పట్ల సంతాపం.




ఆంధ్ర ప్రగతి మహానంది, జూన్ 08:
మహానందిలోని ఉడిపి రమణ కళ్యాణ మండపం నందు ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు అకాల మరణంనకు సంతాప సభను శనివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సంతాప సభలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి మండల విలేకరులు, టిడిపి నాయకులు నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామోజీరావు ఈనాడు సంస్థలతో పాటు అనేక వ్యాపారాల్లో , మార్గదర్శి చిట్‌ఫండ్స్, ప్రియా ఫుడ్స్ వంటి వ్యాపారాలు నెలకొల్పి, ఎంతో మందికి ఉపాధి కల్పించారన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో ఎనలేని సేవలు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో, పత్రిక విలేకరులు కాకర్ల శివ, గద్వాల రామకృష్ణుడు, భూమా మహేష్, రఫీ, టిడిపి నాయకులు కంచర్ల శివ, నాగరాజు, కిట్టు, నాగ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మానవుడు భూతదయను అలవరచుకోవాలి.

-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి.




ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా జూన్ 08:
అహింసకు మించిన ధర్మం మరొకటి లేదని, సకల శాస్త్రాలు భూత దయ కలిగి ఉండాలని చెబుతున్నాయని, సమాజంలో అశాంతిని దూరంచేయాలంటే సకల జీవులలోని పరమాత్మను గుర్తించాలని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, 80 బన్నూరు గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతకు పూజలు నిర్వహించి, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎ.వెంకట రమణా రెడ్డి, అర్చకులు మనోహర్, చరణ్ సాయి, బి.రవికుమార్, వి.నాగశేషయ్య, ఎన్. వెంకటరమణారెడ్డి, జి. పుల్లయ్య గౌడ్, శ్రీనివాసులు, దర్గయ్య, వై.నీలకంఠమాచారి, మద్దమ్మ, సరస్వతమ్మ, వెంకట లక్ష్మమ్మ, లక్ష్మీదేవమ్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తెలుగు మీడియా మొఘల్ రామోజీ మృతి

## పత్రికా రంగానికి తీరనిలోటు.

-ఆయన పేరు చిరస్థాయిగా నిలిచేలా
ఉభయ తెలుగు పాలకులు చర్యలు చేపట్టాలి.



ఆంధ్ర ప్రగతిగుంటూరు, జూన్ 08:
తెలుగు మీడియా మొఘల్ గా వినుతికెక్కిన ఈనాడు పత్రిక అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరనిలోటని సీనియర్ జర్నలిస్ట్, ఉమ్మడి రాష్ట్ర ప్రెస్ అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు నిమ్మరాజు చలపతిరావు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తపరిచారు. అటు పత్రికా, ఇటు ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను వినూత్న రీతిలో తీర్చిదిద్దిన అక్షరయోధుడని నివాళి అర్పించారు. రామోజీ నిష్క్రమణతో తెలుగు పత్రికా రంగం ఒక దిక్సూచిని కోల్పోయినట్లు అయిందన్నారు. తెలుగు పత్రికారంగానికి జవసత్వాలు చేకూర్చేలా వృత్తి విలువలు, ప్రమాణాలు, భాషా నైపుణ్యాల పెంపుదలకు నిరంతరం శ్రమిస్తూ, వేలాదిమంది పాత్రికేయులను పత్రికా లోకానికి అందించిన ఘనత రామోజీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. తెలుగు పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టించిన రామోజీ పేరు చిరస్థాయిగా నిలిచేలా ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల అధినేతలు తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీకి రామోజీ పేరిట నామకరణం చేయాలని చలపతిరావు సూచించారు.

## మీడియా దిగ్గజం రామోజీ రావు మృతి తీరనిలోటు.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జూన్ 08: రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విశేష పేరు ప్రఖ్యాతలు గడిచిన ఈటీవీ మార్గదర్శి ఇతర వ్యాపార సంస్థల దిగ్గజ రామోజీరావు మృతి తీరని లోటు అని సిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు.చెరుకూరి రామోజీరావు మృతి అటు పత్రికా, ఇటు ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను వినూత్న రీతిలో తీర్చిదిద్దిన అక్షరయోధుడని శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రామోజీ నిష్క్రమణతో మీడియా రంగం ఒక దిక్సూచిని కోల్పోయినట్లు అయిందన్నారు. జర్నలిజం వృత్తిలో నైతిక విలువలు గన్ను లాంటి పెన్ను పవరు వృత్తి విలువలు, ప్రమాణాలు, భాషా నైపుణ్యాల పెంపుదలకు నిరంతరం శ్రమిస్తూ, వేలాదిమంది పాత్రికేయులను పత్రికా లోకానికి అందించిన ఘనత రామోజీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధినేతగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధికి కృషి చేసిన రామోజీరావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని శ్రీకాంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.శిరివెళ్ల పెద్దమ్మ మోరి సమీపంలో గల ఉల్లి వెంకటసుబ్బయ్య టిడిపి కార్యాలయంలో, కటిక సెంటర్ సమీపంలో, అమ్మవారి శాల సమీపంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయాలలో మాజీ ఎంపీపీ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి యామ గుర్రప్ప, నంద్యాల అబూబకర్ సిద్దిక్ బిసి ఫిదా హుస్సేన్ తదితర టిడిపి యువ నేతలు ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువనేత ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి స్టేట్ వారియర్ సభ్యులు ఉల్లి వెంకట సుబ్బయ్య కొండమడుగుల శ్రీనివాస్ రెడ్డి సగెల నాగలింగమయ్య మాజి ఎంపీటీసి కొండ బోయిన బాలచంద్రుడు. ఉల్లి బ్రదర్స్, గేట్ షేక్ష, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం గ్రామ సచివాలయం ముట్టడి




ఆంధ్ర ప్రగతి పాణ్యం జూన్ 08:
నంద్యాల జిల్లా పాణ్యం లో ఎస్సీ కాలనీలో త్రాగు నీరు లేక 65 రోజులనుండి ప్రజలు త్రాగు నీరు సమస్య తీర్చండి అని గ్రామపంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్ కి సమస్య తెలియచేసిన ఫలితం లేదు.ఏ అధికారులు కాలయాపన చేయగా శనివారం 100 మంది ఎస్సీ కాలనీ ఒకటవ వార్డ్ లైన్ ప్రజలు, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా కార్యదర్శి రమణమూర్తి మాట్లాడుతూ.. మా అధికారం ఇప్పుడు వచ్చినది కావున మీకు ఒక వారం లోపు మీ సమస్య కచ్చితంగా తీ రుస్తాము. ఈ సమస్య పై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తాంఅని మాట ఇచ్చి ధర్నా విరమించారు. ఈ కార్యక్రమం లో వనము వెంకటాద్రి, బత్తిని ప్రతాప్, బాలసుంకన్న, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ తాతిరెడ్డి తులసి రెడ్డి ఫిరోజ్లను సన్మానించిన జనసేన నాయకులు







ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 08: నంద్యాల జనసేన పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్ ,గురు,ఆధ్వర్యములో ఉమ్మడి ఎమ్మెల్యే ఎన్ఎండిఫరుక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండిఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి, ఘనసన్మానం. ఉమ్మడి ఎన్ ఎండి ఫరూక్ ఎమ్మెల్యేగా నంద్యాల నియోజక వర్గం లో గెలిచిన సందర్భంగా వారిని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ తరుపున రాచమడుగు చందు సుందర్, గురు, ఆధ్వర్యములో నంద్యాల టౌన్, రూరల్, ,జనసైనికులు జనసేన పార్టీ ఆఫీస్ నుండి బైక్ ర్యాలీగా ఎంఎల్ఏ ఇంటికి, రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి ,ఆఫీస్ వెళ్లి కేక్ కట్ చేసి శాలువాలు, పూలమాలలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. నంద్యాల ఉమ్మడి ఎంఎల్ఏ అభ్యర్థి ఎన్ఎండి ఫరుక్ మంచిమెజార్టీతో గెలిచి రికార్డు సృష్టించారు అని, రాబోయే రోజుల్లో నంద్యాల ని నిజంగానే మరో అమరావతి చేసుకుందాము అని, వైసిపి రాక్షస పాలన రౌడీ ఇజం నుండి ప్రజలకు విముక్తి కలిగిద్దామ్ అని, అదే క్రమములో మన వాళ్ళు కూడా నంద్యాల లో రౌడీయిజం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ఓటు చీలనివ్వను అన్న విధంగానే టిడిపి జె ఎస్ పి బి జె పిలను ఒక తాటి మీదకు తెచ్చి అత్యధిక మెజారిటీ తో ఎన్డీఏ ప్రభుత్వము ఏర్పాటుకు ముఖ్యంగా జనసేన నిలుచున్న 21ఎంఎల్ ఏ మరియు 2ఎంపీ సీట్లు 100% స్ట్రైక్ రేట్ తో గెలుపొందడం ఇండియా లోనే కాక వరల్డ్ రికార్డు కూడా అని, కావున దీనిని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఇవ్వాలని కోరారు. అదే విధంగా నంద్యాలలో అభివృద్ధి బాటలో చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమములో జనసేన నాయకులు, జనసైనికులి పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ పేరు పేరు నా ధన్యవాదాలు తెలిపారు.